"**సుమతీ!** సుమతీ!'' గదిలో కిటికీలో కాళ్ళు ముడిచి పెట్టుకుని వాటిమీద మొహం ఆనించుకుని కూర్చుని బయటకు చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్న సుమతి వర్ధని పిలుపుతో ఈ లోకంలోకి వచ్చి ''పిన్నీ'' అంటూ హడావుడిగా లేచి వంటింటి వైపు వెళ్ళింది. మొదటి సారి పిలుపుకి సమాధానం ఇవ్వకపోతే తనకు తగిలే శావనార్థాలేమిటో సుమతికి బాగా తెలుసు. తను ఏదో ఆలోచనలో మునిగిపోయింది. పిన్ని ఇంతకు ముందు పిలిచిందో, ఏమో అనుకుంది. క్షణంలో వంటింట్లో సవతి తల్లికి ఎదురుగా చేతులు నలుపుకుంటూ బెదురు చూపులు చూస్తూ నిలుచుంది.

''ఎందుకు పిలిచావ్, పిన్నీ?'' అని అడగాలని ఉంది కాని, అందుకు ధైర్యం చాలటం లేదు సుమతికి. ఎంత పెద్ద గాలి వాన రాబోతూందో అని ఆమె గుండెలు దడదడ లాడుతున్నాయి.

''వచ్చావా! ఏం చేస్తున్నావు గదిలో? ఎన్ని సార్లు పిలిచినా పలకలేదు. ఇంద! ఈ హార్లిక్స్ తాగు'' అంటూ గ్లాసు ముందుకు తోసింది వర్ధని.

సుమతికి తను కల గంటూందా, లేక మేల్కొనే ఉందా అన్న అనుమానం వేసింది. ఏమి టీ పిన్ని వింత ప్రవర్తన? పిన్ని ఇంతకు మునుపు పిలిస్తే తను పలకలేదు. అయినా శాంతంగా మాట్లాడుతూంది! పైగా ఎప్పుడూ లేంది రోజూ ఆవిడ ఒక్కతే తాగే హార్లిక్స్‌లో భాగం ఇస్తూంది! ఇదెలా సాధ్యం? మామూలుగా అయితే ఈ పాటికి పిన్ని కళ్ళలో, మాటల్లో నిప్పులు కురిపిస్తూ ఉండాల్సింది. కాని, అలాంటిదేం లేకపోగా ఇంత అభిమానంగా మాట్లాడుతూందేమిటి! తను సరిగ్గా అర్థం చేసుకుంటూందా జరుగుతున్న దేమిటో?!? వర్ధని గ్లాసు తీసుకోమని చెప్పినా తీసుకోవటానికి సంశయిస్తూ అలాగే నిలబడి పోయింది సుమతి.

''ఏమిటే, మొద్దూ, అలా చూస్తూ నిలబడ్డావు? గ్లాస్ తీసుకో!''

ఎప్పుడూ ఆర్డర్ జారీ చేస్తున్నట్టుగా, హుంకరిస్తున్నట్టుగా మాట్లాడే వర్ధని నెమ్మదిగా చెప్పటంతో గ్లాస్ ముట్టుకోవటానికి మరింత భయపడింది సుమతి. పిన్ని తనని ఆటలు పట్టిస్తూందా? లేకపోతే ఇది నిజమెలా అవుతుంది? అంతే అయి ఉంటుంది. పిన్ని తనని ఏడిపించాలని చూస్తూంది. తీరా తను వెర్రి మొహంలా గ్లాస్ ముట్టుకోబోతే పక్కనే పొయ్యిలో మండుతున్న చెక్కపేడు తీసి చేతిమీద అంటిస్తుందేమో! అమ్మో! తనకి హార్లిక్సు అక్కర్లేదు, ఏమీ అక్కర్లేదు కానీ పిన్ని చేత దెబ్బలు మాత్రం తినలేదు తను. అందుకే వర్ధని చెప్పాలి. ఎలాగో శరీరంలో ఉన్న శక్తినంతా కూడ దీసుకుని జంకుతూనే అంది—''నా కెందుకులే, పిన్నీ! పొద్దున్నే చద్దన్నం తిన్నానుగా'' అని తీరా ఈ మాటలు అనేశాక ఎందుకు అలా చేశానా అని నొచ్చుకుంది సుమతి. ''నేను చెప్పిన పని కిక్కురుమనకుండా చెయ్యకుండా ఎదురు సమాధానం చెబుతావా'' అని పిన్ని కోప్పడుతుందేమో! భగవంతుడా! పిన్నితో ఇలా ముఖాముఖి మాట్లాడే పరిస్థితి నా కెందుకు కల్పించావు అని ఒకసారి భగవంతుణ్ణి తలుచుకుంది.

''ఛీ. ఛీ. చద్దన్నం ఏమిటి? పెళ్ళి కావలసిన పిల్లలు చద్దన్నం తింటే నాజూకుగా ఉండరు. రేపట్నుంచి నువ్వు రాత్రి అన్నం మిగిలినా తినొద్దు. ఏ ముష్టాడికో పడేద్దాం. హార్లిక్సే తాగుదువు కాని బలంగా ఉంటుంది.''

ఇదేమిటి పిన్ని ఇలా మాట్లాడుతుంది? తను రోజూ తినేది చద్దన్నమేగా. మరి ఇన్నాళ్ళూ ఎందుకు పెట్టింది తనకి? ఇప్పుడు హఠాత్తుగా బలం ఉండదు, మోటుగా తయారవుతారు అంటుం దేమిటి? ఇప్పటి దాకా పిన్నికి ఈ విషయం తెలీదా? తను చేసే పనీ మోటు పనులే. పక్కింటి పిన్నిగారు వాళ్ళమ్మాయి కామాక్షి చేత అంట్ల గిన్నెలూ అవీ అసలు తోమించేది కాదు. చద్దన్నం పెట్టదు. తను ప్రతి రోజూ రెండు పూటలా బండెడు గిన్నెలు ముందేసుకుని బరబరా తోమాలి. కామాక్షి వచ్చి అలా తోమితే చేతులు మోటుగా అయిపోతాయ్, మనం పెళ్ళి కావలసిన వాళ్ళం కదా. అందంగా, నాజూకుగా ఉండాలి అనేది. పిన్ని ఆ మాటలకి కస్సుమనేది.

''నాజూకుతనం అనేది సహజంగా ఉండాలి కాని, చద్దన్నం తింటేనూ, గిన్నెలు తోముతేనూ పోదు' అని కామాక్షిని వెటకారంగా అనేది.

సుమతి మనస్సులో ఆలోచన గ్రహించినట్టు అంది వర్ధని—''ఇన్నాళ్ళూ నాకూ తెలియదు. నిన్ననే ఏదో పుస్తకంలో చదివాను. రేపట్నుంచీ పనిమనిషినికూడా ఏర్పాటు చేశాను. ముందిది తాగు. చల్లారి పోతూంది.''



గ్లాక్సోడియ

లక్ష్మీ అన్నపూర్ణ

ఏమీ అర్థంకాని పరిస్థితిలో అయోమయంగా గ్లాస్ తీసుకుని వంట గదిలోంచి బయట పడింది సుమతి. మళ్ళీ కిటికీలో కూర్చుని మెల్లమెల్లగా హార్లిక్స్ తాగుతూ ఆలోచిస్తూంది.

పిన్నిలో ఈ మార్పుకి ఏమిటి కారణం? తనకి పది రోజుల క్రితం నిశ్చయం అయిన పెళ్ళి సంబంధమేనా? సుమతికి వెంటనే తాగుతున్న హార్లిక్స్ చేదుగా, విషంలా అనిపించింది. ప్రపంచం అంటే ఏమిటో తెలియని ఆ వెర్రి బుద్ధావతారమా తనకి కాబోయే భర్త! లౌకిక జ్ఞానం ఏ మాత్రం లేకపోగా కనీసం అతనికి చూడ ముచ్చటైన రూపమైనా లేదు. లావుగా, పొట్టిగా గున్న ఏనుగులా ఉంటాడు. ఎప్పుడూ ఏదో ఒకటి తింటూ నంగి నంగిగా మాట్లాడుతూ ఉంటాడు. అతనిలో ఏం చూసి పిన్ని ఖాయం చేసిం దీ సంబంధం? తన వెర్రి కాని తన మంచి చెడ్డల గురించి, సుఖ సంతోషాల గురించి ఆలోచించటానికి పిన్నికి తను ఎవరు? సవతికూతురు. తను ఆవిడకి బద్ధ శత్రువు. ఎలాగో అలా వదిలించేసుకోవాలి తనని. పిన్నికి కావలసింది అంతే. తను వెళ్ళబోయేది ఎటువంటి ఇల్లయినా ఆవిడకేం బాధ ఉండదు. తన వల్ల పైసా ఖర్చు కాకూడదు ఇంట్లో. ముకుందం తల్లి కట్నం లేకుండానే తనని కోడలిగా చేసుకుంటానంది. ఇంకేం! పిన్ని కోరిక నెరవేరింది. చూసి చూసి కట్నం కానుక లిచ్చి ఏ తలిదండ్రులు మాత్రం ఆ వెర్రి ముకుందానికి తమ పిల్లనిచ్చి పెళ్ళి చెయ్యటాకి సిద్ధపడతారు— ఏ వంకరో ఉన్నది ముందుకు రావాలి తప్ప. తనకేం లోపం ఉందని ఈ పెళ్ళి చేసుకోవాల్సి వస్తూంది? తనని ఎవరు చూసినా పుత్తడి బొమ్మలా ఉందని మెచ్చుకుంటారు. తనకి ఉన్న లోటల్లా ఒక్కటే. కన్నతల్లి లేకపోవటం! అమ్మే ఉంటే ఈ సంబంధం చెయ్యటానికి ఒప్పుకుని ఉండేదా? తన కూతురి భర్త మన్మథుడులా ఉండాలనీ, మహారాజై ఉండాలనీ కన్నతల్లికి ఆశలు, కలలు ఉంటాయ్ కాని— సవతి తల్లి అవన్నీ ఎందు కాలోచిస్తుంది? అందు లోనూ తన సవతి తల్లి లాటి ఆడది. ఆవిడకి అనుక్షణం తన సుఖం, సంతోషం మాత్రమే కావాలి. అందు కోసం ఆవిడ ఏదైనా చేస్తుంది. ఎంత క్రూరంగా ప్రవర్తించటానికైనా సందేహించదు.

పోనీ! ఆవిడ కంటే తన మీద ఎటువంటి మమతానురాగాలు లేకపోవటంలో అర్థం ఉంది. రక్తం పంచి ఇచ్చిన కన్నతండ్రి కూడా ఎలా ఒప్పుకున్నా డీ పెళ్ళికి? నిత్యం తనని పినతల్లి పెట్టే కష్టాల్ని తండ్రి పట్టించుకోకపోయినా తను అంతగా బాధ పడలేదు. కాని, జీవితాంతం అనుభవించాల్సిన ఈ పెళ్ళి విషయంలో కూడా ఆయన కేం పట్టనట్లు ఎలా కూర్చోగలిగాడు? కన్న కూతురైన తన మీద ఏ మాత్రం మమకారం లేదా? ఉన్నా భార్యకి ఎదురు చెప్పలేక పూరుకుండి పోయాడా? ఆయన బలహీనతకి తన నిండు జీవితాన్ని బలి చేస్తాడా? తనకి కన్న తల్లే కాదు— కన్న తండ్రి ఉండీ లేనట్టే నన్న మాట!

ఈ ప్రపంచంలో మనఃస్ఫూర్తిగా, నిస్వార్థంగా తన కష్ట సుఖాల గురించి, సుఖ సంతోషాల గురించి ఆలోచించే మనిషి ఒక్కరూ తనకు లేరన్న మాట! తనంత తాను తనకు ఇష్టం లేని విషయాన్ని పైకి చెప్పగల ధైర్యం, సాహసం తనకు లేవు. తనకు ఈ ప్రపంచాన్ని చూసి అర్థం చేసుకోగల వయస్సు వచ్చేసరికి తను పినతల్లి చేతుల్లో ఉంది. అమ్మా అని నోరారా పిలవబోతే కసురుకునేదావిడ. ఈ రోజు వరకు తాను సొంత అభిప్రాయం అంటూ వ్యక్తం చేసిన సంఘటన ఒక్కటీ లేదు. సవతి తల్లి పెట్టే భయంలోనే పెరిగి ప్రపంచంలో ఉన్న పిరికితనాన్ని, బేలతనాన్ని తన సొంతం చేసుకుంది. ఆవిడ పెంపకం ధర్మమా అని ఇప్పుడు తను బయటి ప్రపంచంలోకి వెళ్ళినా ధైర్యంగా తలెత్తుకుని, ఎవర్నీ లెక్క చెయ్యకుండా బతికేంత ఆత్మస్థైర్యం, విశ్వాసం తనకు లేవు. ఎప్పుడూ తనపైన ఎవరో ఒకరి అధికారం, నిరంకుశత్వం తనకు తప్పేట్టు లేవు. పుట్టింటిలోనే సుఖం, స్వతంత్రం లేదు. రేపు అత్తింటికి వెళ్ళాక ఉంటుందా? సాధ్యమయినంతవరకూ వాళ్ళు తన నో కీలుబొమ్మని చేసి ఆడించాలని ప్రయత్నం చేస్తారు. అందులోనూ ముకుందం తల్లి ఎంత నోరు గలదో ఊర్లో అందరికీ తెలుసు. ఆవిడ నిరంకుశత్వానికి అడ్డు ఉండకూడదనే తనని ఎంపిక చేసుకుం దావిడ. తనను ఏం చేసినా తన తరవున దెబ్బ లాడే వాళ్ళెవరూ ఉండరని ఆవిడకీ



నూతన
యవ్వనం
పొందండి!
జీవితములో పోగొట్టుకున్న యవ్వనము, నరముల బలహీనతలను తిరిగి పొందుటకు ఇతర చికిత్సలవలన ప్రయోజనము పొందక విసుగు చెందినవారు సంపూర్ణ సుఖము పొందుచున్నారు.
భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన
కవిరాజ్
డా॥ డి. హనుమంతరావు
మహంకాళీ వీధి, సికిందరాబాదు. (GOVT REGD)
సలహా ఫీజు 10 రూ. * మందుల ఛార్జీలు ప్రత్యేకం.
సంప్రదించు వేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.
ప్రతి నెల 4, 5 తేదీలల్లో విశాఖపట్నంలో
హోటల్ డాల్ఫిన్ దాబా గార్డెన్స్‌లో క్యాంపు కలదు.



శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కృప పొందిన
"యోగి యాదవ్"
అయ్యా!
మీ నిత్య జీవితంలో కలిగే సమస్యలను తమయొక్క యోగశక్తితో జయించవేసి మిమ్ములను ఆశ్చర్యచకితులనుగా చేస్తారు.
అనేక ఉన్నత అధికారులు, అభిమానులు "యోగి యాదవ్" గారి యోగ కృపచే కష్టముల నుండి విముక్తులయినారు.
మీ మనస్సును క్షోభపరచు సమస్యలలో ఒక్క ప్రశ్నను వివరంగా వ్రాసి మీ యింటి విలాసము 90 పైసల తపాలా బిళ్ళలతో ఈ క్రింది విలాసమునకు పంపిన యెడల మీ సమస్యలు తీరు విధమును "యోగి యాదవ్" వివరముగా తెలియజేస్తారు. "యోగి యాదవ్" గారికి పెద్ద పెద్ద అధికారులు పంపిన 'సర్టిఫికెట్లు' (Certificates) యొక్క కాపీ మీకు పంపబడును.
విలాసము: "యోగి యాదవ్"
57, పళనియప్ప నగర్, మద్రాసు-600 087.
N.B.: మీ ప్రశ్నను ఆంగ్లములో మాత్రమే వివరంగా వ్రాసి పంపవలయును.

బాగా తెలుసు. రక్తసంబంధం ఉన్నవాళ్ళకే లేని మమకారం బయటి వాళ్ళ కెక్కణ్ణుంచి వస్తుంది? తన కంటూ రాబోయే వ్యక్తికి తనని కాపాడగల సమర్థత, తెలివితేటలు లేనే లేవు. అతని వల్ల తనకు అదనంగా వచ్చేవి కష్టాలే కాని, సుఖాలు కాదు. తన బాధ నర్థం చేసుకునే వ్యక్తు లెవరూ తనకి లేరు. ఈ ఆలోచన రాగానే సుమతి కళ్ళు అశ్రుపూరితా లయినాయి.

"ఇంకా తాగలేదు టే?" సిగలో పువ్వులు పెట్టుకుంటూ గదిలోకి వచ్చిన వర్ధని ఆశ్చర్యంగా ప్రశ్నించింది. సుమతి జడలో పూలు పెడుతూ ఆమె కళ్ళలో నీళ్ళు చూసి— "ఎందు కేడుస్తున్నావ్?" అంటూ ఆదుర్దాగా, ఆప్యాయంగా అడిగింది. ఎన్నడూ లేంది పినతల్లి మాటల్లో ధ్వనించిన ఆప్యాయతకి సుమతికి దుఃఖం మరింత పొంగుకొచ్చింది. "పిన్నీ!" అంటూ వర్ధని నడుంని చుట్టేసి బావురుమంది.

"ఛ! ఎందుకు ఏడువు? అత్తారింటికి వెళ్ళిపోవాలని బెంగగా ఉందా? పరాయి వూరా, ఏమన్నానా? వూర్లోనే నాయె! రోజూ కనిపిస్తూనే ఉంటాం." పోదార్పుగా అంది వర్ధని.

సుమతికి తనకీ పెళ్ళంటే ఇష్టం లేదని, ఇక్కడే ఉండిపోతానని చెప్పాలనిపించింది. కాని, నోరు పెగల్లేదు.

"ఏం తోచకపోతే కాస్సేపు కామాక్షి వాళ్ళింటికి వెళ్ళి కబుర్లు చెప్పుకో. వెళ్ళు" అని చెప్పి వర్ధని వెళ్ళిపోయింది.

సుమతికి సవతి తల్లి ప్రవర్తనలో మార్పుకి కారణం ఏమిటో ఎంత ఆలోచించినా అంతుపట్టలేదు. ఏది ఏమయినా తనకి పెళ్ళనే పినతల్లి తనని అంత అభిమానంగా చూస్తోంది. అదొక్కటే కారణం అనుకుంది చివరికి. ఎన్ని కష్టాలుపడ్డా పిన్నిని, తండ్రిని, మీనాని, ఆ ఇంటిని వదిలి పెట్టి వెళ్ళాలంటే సుమతి హృదయం భారమయిపోతోంది. మీనా వర్ధని కూతురు. ఆ పిల్లకి స్నానం చేయించటం దగ్గర్నుంచి ప్రతి పని తనే చెయ్యటం వల్ల సుమతికి చెల్లెలంటే పిచ్చి మమకారం. ఇదివరకు పినతల్లి మీద, తండ్రి మీద వాళ్ళు తనపట్ల చూపే నిర్లక్ష్యానికి అమితమైన కోపం కలిగినా ఇప్పుడు వాళ్ళు ఎంతో అపురూపంగా కనిపిస్తున్నారామె కళ్ళకి. వాళ్ళ లోపాలు ఆమెకి కన్పించటం లేదిప్పుడు. తను ఎప్పటికీ వాళ్ళ దగ్గరే ఉండిపోతే బాగుండుననిపిస్తోం దామెకి.

పెళ్ళి ముహూర్తం ఇంకో పది రోజుల్లో ఉంది. అంటే ఇంకో పది రోజుల్లో ఈ ఇంటితో తనకిక బాంధవ్యం తెగిపోతుం దన్న మాట. తను వీళ్ళనుంచి పరాయిదయి పోతుందన్న మాట. పిన్ని మనసు మారింది. తనెప్పుడూ ఇక్కడే ఉండిపోతే! రెండు రోజుల్నుంచీ పిన్ని చూపిస్తున్న ప్రేమతో తల్లి దగ్గరే ఉన్న అనుభూతి కలుగుతోంది తనకి! జీవితం ఎంతో హాయిగా, తియ్యగా అన్పిస్తోంది. ఇదే శాశ్వతం అయిపోతే!

ఆలోచిస్తూ కిటికీలోనే కూర్చుండిపోయింది సుమతి.

• • • •

పెళ్ళి రోజు రానే వచ్చింది. పెళ్ళి కుదిరినప్పట్నుంచీ ఇప్పటి వరకూ గడచిన జీవితం సుమతికి ఒక సుందర స్వప్నంలా అన్పించింది. ప్రేమకోసం తపించి పోతూ ఎండి బీటలు వారిన ఆమె హృదయానికి పినతల్లి ప్రవర్తనలో మార్పు, అభిమానం పన్నీటి జల్లే అయింది. ప్రతి రోజు ఒక్కక్షణంలా గడిచింది. జీవితం మీద ఏవేవో కొత్త ఆశలు, అపురూపమైన భావాలు చిగురించాయ్. ఇంతకాలం నిర్లిప్తత, వైరాగ్యం నిండిన మనస్సుతో ఉండి తనకు జరిగిన అన్యాయాన్ని మూగగా భరిస్తూ ఉండిపోయింది. కాని ఆమెకు ఇప్పుడు పదే పదే అన్పిస్తోంది తను జీవితంలో ఎంతో విలువైన, అపురూపమైన ఆనందాన్ని కోల్పోయానని. తన వాళ్ళుంటూ ఉండి, అభిమానంగా చూస్తున్నప్పుడు జీవితం ఎంత హాయిగా, మధురంగా, అందంగా ఉంటుందో ఆమెకు బాగా అర్థం అయింది. పుట్టిల్లు స్వర్గంలా అన్పిస్తోంది. విపరీతమైన దాహంతో ఉన్న వాడికి గుక్కెడు నీళ్ళు అమృత సమమైనట్టు పుట్టినప్పట్నుంచీ చీత్కారాలకి, ఛిదిలింపులకి, సాధింపులకి, నిర్లక్ష్యానికి, నిర్దాక్షిణ్యంగా బలైపోయిన సుమతికి పినతల్లి చూపించే రవ్వంత ఆదరగే గొప్ప వరంలా అన్పించసాగింది. కాని అంత ఆనందంలోనూ ఆమెకు దుఃఖం ముంచుకు వస్తోంది. తన ఈ ఆనందం శాశ్వతం కాదన్న వాస్తవం ఆమె గుండెని పిండేస్తోంది. ఆమెకి ముహూర్తసమయం దగ్గర పడుతున్న కొద్దీ హృదయం భార మవసాగింది. ఈ పెళ్ళి తన పిన్నిలో ఈ మార్పుకి కారణం అని ఆమెమనస్సు స్పష్టంగా చెబుతూనే ఉంది. ఇన్నాళ్ళూ బాధించినా, డబ్బుకోసం చూసుకుని తనకు నచ్చని సంబంధం ఖాయం చేసినా, తీరా తనకు పెళ్ళయి మరో ఇంటికి వెళ్ళిపోతుంది అనగానే పిన్నికీ బాధ కలిగి ఉంటుంది. అందుకే పెళ్ళి కుదిరి నప్పటినుంచీ తన నంత అభిమానంగా చూసింది. ఎన్ని అనుకున్నా ఒకే గూటి క్రింద బ్రతికిన వాళ్ళకి మమకారాలనేవి లేకుండా పోతాయా? సుమతి ఆలోచనలు ఇలా సాగిపోతున్నాయ్.

ముత్తయిదువులు కూర్చుని సుమతిని ముస్తాబు చేస్తున్నారు. చామంతులు, గులాబీలు కలిపి జడ కుడుతూ సుమతి కేశ సంపదని శ్లాఘిస్తున్నారు. పెళ్ళికూతుర్ని చూడటానికి వచ్చిన మగ పెళ్ళివారు ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసుకుంటున్నారు. బుద్ధావతారం ముకుందానికి చందనపు బొమ్మలాటి భార్య వస్తోందంటే ఆశ్చర్యంగానూ, ఈర్ష్యగానూ, సుమతి మీద జాలిగానూ అనిపిస్తోంది వాళ్ళకి. ఇంతలో గబగబా వర్ధని సుమతి ఉన్న గదిలోకివచ్చి తల దించుకుని కూర్చున్న సుమతి ముఖాన్ని గడ్డం పట్టి పైకెత్తుతూ "ఆకలేస్తోందా? కాసిని పాలు తాగుతావా?" అనడిగింది.


సుమతికి మళ్ళీ పినతల్లి గొంతులోని ఆప్యాయత స్పష్టంగా తెలిసింది. "వద్దు పిన్నీ!" అంది.

"అలా అంటే ఎలా! పెళ్ళి కూతురివి. బలంగా ఉండాలి! పెళ్ళంటే బోలెడు తతంగా లుంటాయ్" అంటూ లేచి వెళ్ళి పెద్ద గ్లాసు నిండా వేడి వేడి పాలు తీసుకొచ్చి ఇచ్చింది. రాత్రి ముహూర్తం. అంచేత పెళ్ళికూతురు, పెళ్ళికొడుకు మధ్యాహ్నం భోజనాలు చెయ్యకూడదు. సుమతి వర్ధని ప్రక్కన కూర్చుని బలవంతంచేస్తే కొద్దిగా టిఫిన్ తింది.

గంట నుంచీ పూల జడంటూ కూర్చోబెట్టెయ్యటంతో సుమతికి మెడంతా నొప్పిగా ఉంది. మెడమీద చేత్తో రాసుకుంటుంటే వర్ధని గమనించి "కాస్సేపు దానికి విశ్రాంతి ఇవ్వండర్రా. పాపం మెడ పడిపోయి ఉంటుంది" అంది. సుమతి కెంతో ఆనందంగా అన్పిస్తోంది వర్ధని తన పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలకి. పది నిముషాల కోసారి వచ్చి ఎందుకో అందుకు పలకరిస్తూనే ఉంది వర్ధని అంత హడావుడిలోనూ.

చుట్టాలు, స్నేహితులు కూడా తన కెంతో ప్రాముఖ్యం ఇవ్వటం, ప్రతి విషయంలోనూ తన సౌకర్యం గురించి ఆలోచించటం సుమతికి కొత్తగా వింతగా, ఆనందంగా ఉంది.

ఇప్పుడు ఇంత ఆప్యాయత, అపురూపం కనబరచిన వారే తను ఇన్నాళ్ళూ నరకం అనుభవించినా తెలిసి కూడా తెలియనట్టు ఉండిపోయారు. మరి ఇప్పుడు ఇంత అపురూపం, ఆసక్తి కనపరుస్తున్నా




రెందుకని?, ఆమెకు ఒకే ఒక సమాధానం దొరికింది. తనకు పెళ్ళి! అంతే!

తను ఇప్పటివరకూ ఎవరిచేత ఇంతగా గుర్తింపబడలేదు. ఇంత అభిమానంగా తనని ఇప్పటివరకూ ఎవరూ పలకరించలేదు. దీనికంతకీకకారణం తనపెళ్ళి! సుమతికి పెళ్ళంటే ఇంత గొప్పా అనిపించసాగింది.

ఎలాటి వాళ్ళకయినా పెళ్ళి అనగానే వాళ్ళ కో విధమైన ప్రాముఖ్యం, విలువ వస్తాయ్. అందరూ ఆ పెళ్ళి జరగబోయే వ్యక్తిని ఎంతో ప్రత్యేకంగా, ప్రతివిషయంలోనూ వాళ్ళకే మొదటి స్థానంఇస్తూ ఉంటారు. అది పెళ్ళి అయ్యేంత వరకే. సుమతి విషయంలోనూ అదే జరిగింది.

పెళ్ళిపీటల మీద కూర్చున్న సమతి చెవిలో అప్పుడప్పుడూ ఏవో చలోక్తులు విసురుతూనే ఉంది వర్ధని.

పురోహితుడు చెప్తున్న ప్రతి పనీ యాంత్రికంగా చేస్తూ ఏదో ఆలోచిస్తున్న సుమతి పదేపదే అనుకుంది మనస్సులో—"ఈ ఘడియ ఎప్పుడూ ఇలా ఉండిపోతే ఎంత బాగుండును!" అని. మళ్ళీ వెంటనే తన అర్థంలేని ఆలోచనలకి మనస్సులోనే నవ్వుకుంది. ముహూర్తం ఆ కొద్ది క్షణాలకే పరిమితంకాదూ!

✱